కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్



2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్



2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 130 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 08 మే 2025



# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,6(పిసిడబ్ల్యూ న్యూస్):** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు

వివరాలు 2లో



భారత సైనిక పాటవానికి

# సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ

వివరాలు 2లో

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్ మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్



**న్యూఢిల్లీ,మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ






**న్యూఢిల్లీ,మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత

వివరాలు 2లో



దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల

# మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు

**న్యూఢిల్లీ,మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు

వివరాలు 2లో

# ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,6(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి

వివరాలు 2లో



# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో,

వివరాలు 2లో

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్,6(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త

వివరాలు 2లో

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

### - ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందిం చారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్య లు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదు పాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భధ్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భధ్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ-సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

**• సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం**



**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

**• 26మంది మావోయిస్టుల హతం**

**రాయపూర్,మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మినారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

**• పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి**

**• పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి**

**• కేంద్ర జల సంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్**

**న్యూఢిల్లీ,మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# చౌకబారు రాజకీయాలు చేయడం మానుకోండి!

- ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్



**హనుమకొండ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటూ.. వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని ఆక్రోషంతో స్థానిక ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజల మనసులను కాంగ్రెస్ పార్టీ నుండి తీసివేయడానికి చేస్తున్న దుర్మార్గమైన కుట్రగా తాను భావిస్తున్నానని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు ఈ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.ఇది కిందిస్థాయి నాయకులకు వచ్చిన ఆలోచన కాదని, బిఆర్ఎస్ రాష్ట్ర ముఖ్య నేతలే చేస్తున్న దుర్మార్గమైన ఆలోచనలను తన పార్టీ కార్యకర్తలకు చెప్పి స్థానిక ఎమ్మెల్యేల మీద దుష్ప్రచారం చేయుటకు పూనుకున్నారని ఆరోపించారు. గతంలో వాళ్లు చేసిన వాగ్దానాలు ఒకటి కూడా నెరవేర్చలేదని, అదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ పేదలకు సన్నబియ్యం, 200 యూనిట్లకు చిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యము, సన్న వడ్లకు రూ. 500 బోనస్ రైతులకు రుణమాఫీ రైతుబంధు ..రైతు బీమా, ఆరోగ్యశ్రీ కి రూ. 15 లక్షల వరకు ఉచిత వైద్యం..ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అన్ని పథకాలు కూడా పేదల పక్షాన చేస్తూ అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుంద న్నారు. వరంగల్ పశ్చిమను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తూ... ఇప్పటికే ఫాతిమా నగర్ ఫ్లై ఓవర్ ను, నయీమ్ నగర్ బ్రిడ్జిని కంప్లీట్ అయిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే వర్షాకాలం లోపట నగరంలో నీరు నిలవకుండా అధికారులతో పనులు చేయిస్తున్నారని, పట్టణాభివృద్ధిలో భాగంగా అన్ని డివిజన్లో పర్యటిస్తూ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని ఆలోచనతో.. తమ ఉనికిని చాటుకోవాలనే.., ఆలోచనతో చిన్న గొడవ ను ఎవరెవరికో మధ్యల జరిగిన గొడవను, ఎమ్మెల్యేకి, అతని పీఏ కిరణ్ కి అంట కట్టడం సమంజసం కాదని, తీవ్రంగా ఖండిస్తున్నట్లు పసనూరి పేర్కొన్నారు. ఇకనైనా నీచ రాజకీయాలు మానుకొని అభివృద్ధికి సహకరిస్తూ పేదల పక్షాన నిలవాలని, మీకు తెలియజేస్తూ ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పేద ప్రజలు మిమ్మల్ని వాడలలో గాని, పట్టణాలలో గాని, నగరాల్లో గాని తిరగకుండా తరిమి కొడతారని జాగ్రత్త.. అని, ఆరోపణలు చేసే ముందు ఆలోచించి ఒకటికి నాలుగు సార్లు ఆత్మ పరిశీలన చేసుకొని మనం ఏంటి ?మనం గతంలో చేసింది ఏంటి ?ఇప్పుడు మనం చేయవలసింది ఏంటి? అని ఆలోచించుకొని ముందుకు నడవాలి..ప్రజా సంక్షేమం కోసం ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన పార్టీకి, ఎమ్మెల్యేకు ఇబ్బంది కలగకుండా మీరు మేము కలిసి ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి కొరకు పోరాడుదాం.. అంతేగాని అనవసరమైన ఆరోపణలు చేయకూడదని, బిఆర్ఎస్ నేతలకు సూచిస్తున్నట్లు పసునూరి అన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి ఘనం నివాళి

- ప్రగతిశీల యువజన సంఘం (పి ఎల్ వై) జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్, కార్యదర్శి బండి అశోక్





**రామగుండం,మే07(పీసీడబ్ల్యూ న్యూస్):** బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సింహ స్వప్నం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పెద్దంపేట గ్రామంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివారి అర్పించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ నాయకులు బండి అశోక్ మాట్లాడుతు బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా విశాఖ మన్యం ప్రాంతంలో అడవి బిడ్డలను కూడగట్టి వారికి అక్షరాలను యుద్ధం నైపుణ్యాలను నేర్పించి పోరాట బాటలో నడిపిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి యువతరం మతోన్మాదానికి వ్యతిరేకంగా స్వదేశీ పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని మన్యం వీరుడు అల్లూరి ఆనాడు ఈ దేశ సంపదను దోచుకుంటున్న వలస వాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయి విద్యార్థి యువకులు అల్లూరి అందించిన స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలకై ఉచిత విద్య వైద్యం కై పోరాడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పి వై నాయకుల మరియు సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఆడెపు శంకరన్న మార్త రామన్న గొల్లపల్లి చంద్రన్న గూడూరు వైకుంఠం తుల శంకర్ తిగుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని అంత మోదించడమే భారత లక్ష్యం

- భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణం
- పిసిడబ్ల్యూ న్యూస్ తెలంగాణ కోఆర్డినేటర్ మనోర స్వామి



**తెలంగాణ కోఆర్డినేటర్, మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** పెహల్గాంలో ఉగ్రవాదులు 27 మంది హిందువులను కాల్చి చంపినందుకు ప్రతీకార చర్యగా సీమాంతరఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణమని తెలంగాణ కోఆర్డినేటర్ పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ తిరునహరి మనోర స్వామి అన్నారు.పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. భారత బలగాల త్యాగాన్ని ప్రశంసించారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నామని తెలిపారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంతటితో ఆగిపోకుండా భారత్, మరెన్నో ఆపరేషన్, పాకిస్తాన్ ఉగ్రవాదులపై నిర్వహించి, ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం నేర్పించాలని అన్నారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగ భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తెలిపారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితిలో ఘనంగా బాల సంస్కార్ -2025 వేసవి శిబిరం వేడుకలు

- వేసవి సెలవుల్లో బాలబాలికలకు వ్యక్తిత్వ-వికాస శిబిరం నిర్వహణ
- భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతీ-సంప్రదాయాలు, ఆచార-వ్యవహారాలపై తర్ఫీదు ఇవ్వడమే సేవా సమితి ప్రత్యేకత
- సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో..



**హనుమకొండ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల 28 నుండి 7 వరకు నిర్వహించిన పది రోజుల బాల సంస్కార్ -2025 వేసవి శిబిరం జయప్రదమైందని సేవా సమితి అధ్యక్షులు కటంగురి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రతిరోజు ప్రార్థన, యోగాసనాలు, ధ్యానం, శ్లోకాల పఠనం, దైవాన్ని చేరుకోవడం అనే అంశంపై ప్రదర్శన, నైతిక విలువల అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించారు. అదే విధంగా మాతృ-పితృ భక్తి గురించి లక్ష్మణ సుధాకర్, గురు శిష్య సంబంధంపై చక్రవర్తుల సుధాకర్, ఏకాగ్రత రహస్యంపై ఎం. తిరుపతి రెడ్డి, దేశభక్తి గురించి సౌమిత్రీ లక్ష్మణా చారి, వైద్య ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ చర్యల గురించి వైద్య నిపుణులు డా. శివ సుబ్రహ్మణ్యం, డా. సౌమ్య వివరించారని, సంస్కృతం పేట శ్రీనివాస్, క్రాఫ్ట్ యుగంధర్, కోలాటం రాజేష్, దండ శివప్రసాద్ శిక్షణలు అద్భుతం. 5వ రోజు కాకతీయ ప్రాశస్త్యం కల్గిన గోవిందరాజుల గుట్ట, మెట్ల బావి, ఐనవోలు పుణ్య క్షేత్రాల చరిత్ర, మామునూరు పోలీసు క్యాంపు సందర్శనలు జరిగాయి. వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజగోపాల్, కార్యదర్శి గంటా వేణు కుమార్, ప్రతినిధులు విజయగోపాల్, సుధాకర్ వరంగల్ శారద హైస్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ 6, రూపాయల విలువైన సాహిత్యం పుస్తకాలను బాల బాలికలకు బహూకరించారు. అనంతరం సేవా సమితి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, వక్తలు మాట్లాడారు. కార్యక్రమం చివరగా గురూజీ రామకృష్ణ తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస స్వామి, కెవి రావు, సూర్య, అనిల్, రాధిక, స్వరూప, అనిత, శిల్పా, అంజలి దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగుమందుల డీలర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

- కలెక్టర్ చేతుల మీదుగా పిఓస్ మిషన్ అందుకున్న అరుణ ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు



**పరకాల, మే 7(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పరిధిలోని వివిధ మండలాల గ్రామాల ఎరువులు, పురుగుమందుల విత్తనముల డీలర్లలతో.., హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలని, నాణ్యత ప్రమాణాలు కలిగిన ఎరువులను విత్తనాలను ఖచ్చితమైన బిల్లులతో నాణ్యత ప్రమాణాలతో కూడిన కంపెనీలను మాత్రమే క్రయవిక్రయాలు జరుపుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకుండా వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పి ఓ ఎస్ మిషిన్ల ఆధారంగా డీలర్ల వద్ద గల ఎరువులను ఆధార్ కార్డు వేలు ముద్ర ఆధారంగా ఓటీపీ ద్వారా ఎరువులను కొనుగోలు చేయాలని నాసిరకం విత్తనాలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని, తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ అధికారులకు సహకరిస్తూ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని స్టాక్ బోర్డులు స్టాక్ రిపోర్టులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని కోరారు. అనంతరం పరకాల పట్టణానికి చెందిన అరుణ ఫర్టిలైజర్ ప్రముఖ ఫర్టిలైజర్ షాప్ యజమాని గందె వెంకటేశ్వర్ల కు కలెక్టర్ చేతుల మీదుగా పిఓఎస్ మిషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడిఏ రవీంద్ర నాయక్, హనుమకొండ ఏసిపి, పరకాల ఏసీపీ, జిల్లా వ్యవసాయ అధికారులు ఏ ఈ ఓ లు జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం....

- సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు బండ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట,మే 07(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట లోని గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గత నాలుగు ప్రశాబ్దాలుగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడాల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం జాతీయ క్రీడాలరులు బండ శ్రీనివాస్, రామ్ రాజా బాబు, అంబాల ప్రభాకర్ (ప్రభు) లను ఘనంగా సన్మానించారు.రామ్ శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

**గంగాధర. మే 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు అందరు కలిసి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. వాసవి మాత ఊరేగింపు తో పాటు భజన కార్యక్రమం చేస్తూ కోలాటాలు ఆడుకుంటూ అంగరంగ వైభవంగా జరిపినారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడుగా పూదరి తిరుపతి పటేల్ ఎన్నిక



**రామడుగు, మే 0 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగులోని షానగర్ గ్రామంలో ని లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ లోఎన్నికలు జరిగాయిరామడుగుమండల అధ్యక్షులుగా పూదరి తిరుపతి పటేల్ ప్రధాన కార్యదర్శి సైన్లనర్సింగం పటేల్ఉపాధ్యక్షులుగా జంగిలి రాజమౌళి పటేల్ ఉప్పు రామ్ కిషన్ పటేల్ ఆర్గనైజింగ్ సెక్రటరీతోటకృష్ణపటేల్ కోశాధికారి ఎనుమట్ల పవన్ సంయుక్త కార్యదర్శి ఉప్పు జలపతికార్యవర్గ సభ్యులు ఉప్పు మధు, మనీష్ కనకం ఉకు లక్ష్మణ్ మార్కొండ నర్సింగా పటేల్..

## పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలుద్దాం: ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, మే 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో టెర్రరిజం అంతం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ద్వారా జరిగిన సైనిక చర్యకు పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సైనిక లక్ష్య సాధనలో వారికి మనో ధైర్యం కల్పించి విజయం చేకూరాలని కోరారు. గురు వారం తన జన్మదినం సందర్భంగా ఎలాంటి వేడుకలు నిర్వహిం చవద్దని, బ్లడ్ డొనేషన్ చేయాలని కార్యకర్తలను కోరారు.

## అక్రమ ఇసుక పట్టివేత

**గంగాధర, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధరలోని ఆచంపల్లి కృష్ణానగర్ గ్రామ శివారు లో సుమారు 12 ట్రాక్టర్ల ఇసుక డంపు గుర్తించి గంగాధర ఎస్ హెచ్ ఓ స్వాతి MRO గారికి అప్పగించడం జరిగినది.





## బడి బాట కరపత్ర ఆవిష్కరణ...




**కమలాపూర్, మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ ఎంపియుపియస్ పంగిడిపల్లి ముందస్తు బడిబాట కార్యక్రమ కరపత్రంను జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల కమలాపుర్(బాయ్స్) నందు కమలాపూర్ మండల్ అభివృద్ధి అధికారి గుండె బాబు, ఎంఇఒ కె.శ్రీధర్, ఐకేపీ ఎపిఎం నారాయణ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ ఎంపియుపియస్ పంగిడిపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, సిఆర్పీ శుభాష్, ఎంఐసి నాగేంద్ర, ఎంపియుపియస్ పంగిడిపల్లి ఏఏపీసీ చైర్ పర్సన్ డి.రాధ, విఒబి మౌనిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**మేడ్చల్ మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):**బోడుప్పల్ కు చెందిన కొత్తపల్లి బాబు - కళ్యాణి దంపతులకు ఆరు నెలల క్రితం బాలుడు జన్మించి చనిపోయాడు. పుట్టుకతో గుండె సరిగ్గా పని చేయక పది రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది మృత్యుఒడిలోకి చేరాడు. ఆసుపత్రి ఖర్చులు రూ.5 లక్షల వరకు అయ్యాయి. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.2.5 లక్షలు మంజూరు చేయించారు. బుధవారం సంబంధిత చెక్కును ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాధితుడికి అందజేశారు.

## దళితుల భూముల్లో గోదాముల నిర్మాణం ఆపండి



**వనపర్తి :మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):**పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 331లో నూతనంగా నిర్మించే గిడ్డంగుల గోదాం నిర్మాణాన్ని ఆపాలని మోజర్ల గ్రామ దళితులు బుధవారం తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ...2023 సం. లో అక్కడే కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటి కలెక్టర్ యాశ్విన్ భాషాకి దళితుల భూముల్లో నిర్మించొద్దని వినతి పత్రం ద్వారా వివరించినప్పటికీ వారు విరమించారు. కానీ నేడు తతంగంతో ఈ మధ్యకాలంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గిడ్డంగుల గోదాంలను నిర్మించాలని మంగళవారం సర్వే చేస్తుండగా దళిత రైతులు అడ్డుకోవడం జరిగింది.ఈ గోదాం నిర్మాణం చేపట్టవద్దని వినతిపత్రం ద్వారా ఎమ్మార్వోకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు, రైతులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**మల్దకల్ మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామ సమీపంలోని నెట్టెంపాడు కాలువ దగ్గర రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. అమరవాయి గ్రామం నుండి దేవర ఉత్సవాలు ముగించుకొని బింగిదొడ్డి గ్రామానికి చెందిన నర్సింలు మోటార్ సైకిల్ పై బింగిదొడ్డికి వెళుతుండగా ఐజ నుండి గద్వాలకి వెళుతున్న మ్యాక్స్ క్యాబ్ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి.108 అంబులెన్స్ వాహనంలో గద్వాల ప్రభుత్వ చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జడ్.పి.హెచ్.ఎస్ చింతపల్లి ఉపాధ్యాయురాలు లావణ్య

- **ఉపాధ్యాయురాలు లావణ్య సొంత ఖర్చులతో రాజీవ్ గాంధీ విమానాశ్రయం నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు ప్రయాణించిన చింతపల్లి జడ్పీహెచ్ఎస్ ముగ్గురు బాలికలు**



**సీరోల్, మే 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రోత్సాహం ఆకాశమంతా విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేస్తారు. మార్గనిర్దేశం చేస్తారు. కానీ వారి ప్రోత్సాహానికి ఆకాశం హద్దుగా నిలిచింది అని నిరూపించారు. జడ్.పి.హెచ్.ఎస్ చింతపల్లి పాఠశాల ఉపాధ్యాయులు. మహబూబాబాద్ జిల్లా, సీరోలు మండలం లోని చింతపల్లి గ్రామం లో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం లో 550 పైన మార్కులు సాధిస్తే మిమ్మల్ని విమానం ఎక్కిస్తా బాగా చదవండి అని మాట ఇచ్చారట. సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయురాలు లావణ్య. గడ్డం పూజిత, పెద్దోజు లక్ష్మీప్రసన్న, వి మహేశ్వరి అనే ముగ్గురు బాలికలు 550 కి పైన మార్కులు సాధించి సత్తా చూపెట్టారు. పదవ తరగతి ఫలితాలు వచ్చేసరికి సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు పాఠశాల వదిలి జూనియర్ లెక్చరర్ గా కాలేజీ లో నియామకం అవడం జరిగింది. అయినా కూడా ఇచ్చిన మాట కోసం ఆ ముగ్గురు విద్యార్థుల్ని స్వంత ఖర్చులతో రాజీవ్ గాంధీ విమానాశ్రయం లో విమానం ఎక్కించి గన్నవరం విమానాశ్రయం వరకు వారితో కలిసి ప్రయాణం చేసి ఉపాధ్యాయుల ప్రోత్సాహానికి హద్దులు లేవని నిరూపించారు.విద్యార్థులు ఇంకా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. తమ పిల్లలకు ప్రైవేటు పాఠశాల వద్దు, ప్రభుత్వ పాఠశాల ముద్దు అని సర్కారు బడిబాట పట్టారు.

## పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ వైమానిక దాడులు హర్షనీయం..

- **కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్...**



**కరీంనగర్ టౌన్, మే 07(పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు చేసిన దాష్టికానికి ప్రతిఘటనగా భారత వైమానిక దళాలు పాకిస్తాన్ఉగ్రవాదుల స్థావారాలపై దాడులు జరుపటం హర్షనీయం అని కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ అన్నారు. పాకిస్తాన్ కు గట్టిగా సమాధానం ఇచ్చిన భారత సైన్యం సేవలకు ప్రతి భారతీయుడు కృతజ్ఞతలు తెలుపుతూ సైనికుల కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా భారత సైన్యానికి కృతజ్ఞతతో అండగా నిలిచి దేశభక్తి చాటుకోవాలన్నారు. భారత సైన్యం తన సత్తాను చాటిందని యుద్ధం లో ధీరత్వం చూపి శత్రువు దేశాలకు దడ పుట్టించటం దేశానికి గర్వకారణం అన్నారు.భారత సైన్యం చర్యలు అభినందనీయమని, ఇలాంటి సమయంలో పార్టీలకతీతంగా ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలబడి వారి ధైర్యాన్ని మెచ్చుకొంటూ ప్రోత్సహాన్ని అంధుచ్చాలన్నారు. మన కోసం మన దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి యుద్ధం చేస్తున్న భారత సైనికులకు ఏమిచ్చిన తక్కువేనన్నారు.

## ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారతసైన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన బిజెపి నాయకులు



**నర్సంపేట, మే 07(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో పహాల్గం ఉగ్ర దాడికి ప్రతీకారంగా , ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిస్తాన్ లోని ఉగ్రవాద మూలాలైన 9 ఉగ్రవాద శిబిరాలపై భీకర దాడి చేసిన సందర్భంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చేపట్టిన ఎదురుదాడికి మద్దతు పలుకుతూ భారతీయ జనతా పార్టీ నర్సంపేట తరపున వరంగల్ రోడ్ చౌరస్తా నుంచి జయలక్ష్మి సెంటర్ వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలలో పంచుకొని ఘనంగా నిర్వహించి, పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారతసైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తులిమా ప్రధాని నరేంద్ర మోదీ చిటికెన వేలుని కూడా తాకలేరు పాకిస్తాన్ మొత్తం కలిసిన మా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి హయాంలోమోడీకి చెప్పుకోపో అన్నారు కదరా ఇప్పుడు ఏమైంది మోడీ గురి పెడితే ఎలా ఉంటుందో చూసారా 100 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేసిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా నరేంద్ర మోడీ గారికి మరియు త్రివిధ దళాలకు,ఆర్మీ సైన్యానికి నర్సంపేట భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు టాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), గోలి యుగేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్,బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, %ర్% మోర్చా నాయకులు బానోతు రాజేందర్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్, బట్టు మదన్, తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్, బుర్ర శ్రీకాంత్, పోతురాజు కార్తీక్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు



## మున్నూరు కాపులు సామాజికంగా ఎదగాలి





**రామడుగు, మే07(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగుమండలంలోని లక్ష్మి గార్డెన్ లో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మండలస్థాయిలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ పటేల్ మున్నూరు కాపులను ఉద్దేశించి మాట్లాడుతూ కాపులు రాష్ట్రంలో సంఘటితంగా ఉంటూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి మొదలుకుంటే రాష్ట్రస్థాయి వరకు మున్నూరు కాపుల సంఖ్య ఆదిక్యంలో ఉన్నందున ప్రతి దాంట్లో మున్నూరు కాపులు సంఘటితం కావాలని సూచించారు. మున్నూరు కాపులు నిరుపేదల విద్యార్థుల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేసుకుని వారికి ఉన్నత విద్యను అందించాలని అన్నారు. ఓసీల నుండి బీసీలుగా మార్చేందుకు ఎన్నో ఏళ్ళు కృషి చేయబడ్డారని ఈనాడు మున్నూరు కాపులు బీసీలుగా ఉండటం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఎంతోమంది మున్నూరుకాపులలో కూడా పేదరికం అనుభవిస్తున్న వారికి సంక్షేమ ఫలాలు అందేందుకై బీసీలుగా మారడం ఒక మంచి శుభ పరిమాణమని సూచించారు. ఇట్టి మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి దాదాపు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో భోజన సౌకర్యాలు వసతులు ఏర్పాటు చేసి మున్నూరు కాపు సంఘ భవనానికి 10 లక్షల రూపాయలను ప్రకటించిన పూదారి శ్రీనివాస్ పటేల్ కు మున్నూరు కాపు పటేల్ సంగం తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా హరిశంకర్ పటేల్ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల అంజనీ ప్రసాద్ పటేల్. కోల రమేష్ పటేల్. మడ్లపల్లి శ్రీనివాస్ పటేల్. తోట కృష్ణ పటేల్ సైన్ల నర్సింగం పటేల్. జంగిలి రాజమౌళి పటేల్ కర్ణాకర్ పటేల్. రామకృష్ణ పటేల్ రత్నాకర్ పటేల్ ఉప్పు రామ్ కిషోర్ మోడీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలి

- **కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి**
- **ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**





**నర్సంపేట మే 07(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కట్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తురు గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొననున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

- **జాతరకు ఆహ్వానించిన ముద్‌రాజ్‌ల సంఘం**



**తొర్రూరు ప్రతినిధి, మే 7(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండలం గుర్తురు గ్రామంలో అన్నారం వెళ్లే రహదారి చెరువు ప్రాంతంలో ముదిరాజుల సంఘం పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా ముదిరాజుల అందరూ కలిసి వేదమంత్రాలతో గ్రామంలో పూర్తిగా మైకులను ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మొట్టమొదటిసారిగా వారు ఏర్పాటు చేసిన దేవాలయానికి పెద్దమ్మ తల్లి పూజ జాతర తల్లి దీవెనలు అందుకునేందుకు ముదిరాజ్ కులస్తులు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం జరగనున్న జాతర పూజా కార్యక్రమానికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి వస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

# భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు" ఆపరేషన్ సింధూర్" తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చింది..

- ఉగ్ర మూకల పీచ మనిచేలా భారత్ ఆర్మీ మెరుపు దాడి. -ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి
- ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్...





**కరీంనగర్,మే07(పీసీడబ్ల్యూ న్యూస్):** పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని, భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ "తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని, ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. " ఆపరేషన్ సింధూర్" పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. అర్ధరాత్రి 1.28 భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్, 0 ఆక్రమిత జమ్మూ కాశ్మీర్లోని 9 ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే జరిగిందని తెలిపారు. బవహవల్ పూర్ లోని మసూద్ అజర్ స్థావరం సహా 9 ఉగ్రవాదుల స్థావరాలపై భారత దళాలు క్షిపని దాడులు చేశాయని , ఈ దాడిలో లష్కరే తోయిబా, జై ఏ మహమ్మద్ , హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయని , 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. విజయవంతంగా సాగిన ఆపరేషన్ సింధ్ తో దేశ సత్తా ఏంటో ముష్కరులకు, పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముష్కరులకు , ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం లాంటిదని తెలిపారు. మోడీ ప్రభుత్వం , త్రివిధ దళాలు తీసుకున్న చర్యతో యావత్ దేశం, ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆపరేషన్ సింధ్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. దేశ సత్తా చాటి చెప్పిన త్రివిధ దళాలకు , ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి బిజెపి జిల్లా శాఖ పక్షాన సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్,చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు..

# ఇండియన్ ఆర్మీకి సెల్యూట్... ఫహల్గాం ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైనస్పందనకు శ్రీకారం చుట్టింది....

- ఆపరేషన్ సింధూర్ తో దాయాది దేశానికి వార్నింగ్..
- దేశ సత్తా చాటిన సైనిక దళాలకు, పీఎం మోడీ దార్శనిక నాయకత్వానికి ధన్యవాదాలు..
- ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల జిల్లావ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో బిజెపి శ్రేణుల ప్రత్యేక పూజలు, ప్రార్థనలు..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**కరీంనగర్ జిల్లా,మే07(పీసీడబ్ల్యూ న్యూస్):** పహల్గంలో ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైన స్పందన కు శ్రీకారం చుట్టిందని, పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై" ఆపరేషన్ సిందూర్" పేరుతో మెరుపు దాడులు చేసి, దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీకి, ప్రధానమంత్రి మోదీ దార్శనిక నాయకత్వానికి బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన సెల్యూట్ చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల లక్ష్యంగా దాడులు ప్రారంభించిన దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక, పూజలు ప్రార్థనలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. ఉగ్రదాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని, మన నేలపై దాడి చేస్తే , శాంతికి విఘాతం కలిగిస్తే పరిణామాలు ఎలా ఉంటాయో దాయాది దేశానికి , ఉగ్రముకలకుతెలిసి వచ్చేలా ఆపరేషన్ సింధూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడుల తో సమాధానం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడులు పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా జరిగాయన్నారు. పాకిస్తాన్, పిఓకే లోడింగ్ 9 ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడి చేసి ధ్వంసం చేశాయని తెలిపారు. ప్రధానంగా జెషే మహమ్మద్, లష్కరే తోబియా, హిజ్బుల్ ఉక్రముకల పీచమని చేయాలా, ఆయా సంస్థల హెడ్ క్వార్టర్స్ పై భారత సైన్యం విరుచుకుపడి , మెరుపు దాడులు చేసిందని తెలిపారు. పాక్ రాడార్లకు దొరకకుండా, కేవలం టెర్రర్ క్యాంపు లను టార్గెట్ చేసి దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా , ఖచ్చితమైన ఉగ్రవాదుల శిబిరాల టార్గెట్లతో అర్ధరాత్రి 1.28 గంటలకు మొదలైన ఆపరేషన్ సిందూర్ 9 చోట్ల జరిపిన దాడుల్లో వందమంది టెర్రరిస్టులు హతమయ్యారని తెలిపారు. న్యాయం గెలిచిందని, ఉగ్రవాదులకు , పాకిస్తాన్ కు, ప్రపంచానికి భారత సత్తా ఏంటో తెలిసి వచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ కు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయని, సోషల్ మీడియా వేదికగా మేరా భారత్ మహాన్, జైహింద్ అని మద్దతు తెలియజేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఆకుల రాజేందర్, సంపత్ రావు, రాంబాబు, షపి, దేవేందర్, విజయ్, సమ్మయ్య, దుర్గయ్య, సాయిరెడ్డి,చుక్కల్ రెడ్డి, గోపాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట్, వెల్జీపూర్, ఓబులాపూర్‌లో "ఎమ్మెల్యే ఆన్ వీల్స్"...

- ప్రజల చెంతనే సమస్యల పరిష్కారం
- ప్రజల ముంగిట సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ







**కరీంనగర్ జిల్లా,మే07(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గ్రామాలకు వెళ్లి పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట్, వెల్జీపూర్, ఓబుళాపూర్ గ్రామాల్లో ఆయన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. అంతే కాకుండా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళతానని, తద్వారా ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తానన్నారు. సమస్యలు చెప్పుకోవడం కోసం దూరప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి ఇక నుంచి రావల్సిన అవసరం ఉండదని, తమ సమస్యలు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా పంపించాలని,వాటిని పరిశీలించిన వెంటనే ఆయా గ్రామాలకు అధికారుల బృందంతో వచ్చి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని ఆయన విమర్శించారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రహీంఖాన్ పేట్, వెల్జీపూర్, ఓబులాపూర్ గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టి దృష్టికి తీసుకురాగా,సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెంటనే పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జీవనజ్యోతి,ఐకేపీ ఏపీవో కె.వాణిశ్రీ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, సురేందర్ రెడ్డి, బి.శంకర్, గుండా వెంకటేశం, కేశవరెడ్డి, వీరేశం, కంకణాల రాంప్రసాద్, ఎం.బాల్ రెడ్డి, పర్శరాములు, స్వామిరెడ్డి, బొజ్జ శ్రీనివాస్,బాలయ్య, ఎడ్ల నితీష్ , కె.ప్రవీణ్ ఎం.శ్రీనివాస్, సోమిరెడ్డి అనిల్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు:** ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో నిర్మించతలపెట్టిన అంగన్ వాడీ కేంద్ర భవనానికి భూమి పూజ చేశారు. అలాగే చౌడాళమ్మ గుడిలో బోర్ వెల్ ప్రారంభించారు. ఓబులాపూర్ గ్రామంలో రెడ్డి సంఘ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.



## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**మేడ్చల్ మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** మేడిపల్లిలోని శ్రీ మాత గోవింద మాంబా సమేత శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ, ఆరాధన మహోత్సవాలు, గురు పూజోత్సవం కార్యక్రమాలు ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, పూజ కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమం లో అలయ కమిటీ అధ్యక్షులు కూరెల్ల లక్ష్మి నారాయణ, ప్రదాన కార్యదర్శి సిరిపురం సర్వేష్ చారి, కోశాధికారి కందోజు వెంకటాచారి, కమిటీ సభ్యులు శ్రీరామోజు వేణు చారి, బెజ్జంకి శ్రీనివాస చారి, కాసోజు కృష్ణ బ్రహ్మ చారి, తాడోజు సోమయ్య చారి, దోంతోజు సోమయ్య చారి, శ్రీరామోజు శంకరా చారి మరియు భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## సంయుక్తంగా స్వచ్ఛంద సంస్థల సేవలు



**జైపూర్ :మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** మండలం ఇందారం గ్రామంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు సంయుక్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అదే క్రమంలో స్థానిక గ్రామానికి చెందిన నిరుపేద పల్ల బూదమ్మ దీన స్థితిని చూసి రూ 5000 ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మిల్టింగ్ హాట్స్ సేవ సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు అణగారిన వర్గాలకు సామాజిక సేవలను అందించడమే సంస్థ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సేవాదళం ఆర్గనైజేషన్ అధ్యక్షుడు హరి ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పేదవారికి సహాయ అందించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సహాయం అందుకున్న పల్ల బూదమ్మ స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల కుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు హరితేజ, స్థానిక ఆర్ఎంపి డాక్టర్ రవికిరణ్, పల్ల రాజబాబు, జర్నలిస్ట్ రాజశేఖర్, పాల్గొన్నారు.

## సవారమ్మ,మారెమ్మ అవ్వ దేవర మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**జోగులాంబ మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం ర్యాలంపాడు మల్దకల్ మండలం అమరవాయి,గద్వాల మండలం మేళ్లచెరువు గ్రామంలోని గ్రామదేవత సవారమ్మ,మారెమ్మ,కర్రెమ్మవ్వ దేవర సందర్భంగా గ్రామాలలోని అమ్మవారిని దేవాలయం లో అమ్మవారిని బాసు హనుమంతు నాయుడు దర్శించుకుని, కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం,బాసు హనుమంతు నాయుడు ని పార్టీ నాయకులు , గ్రామస్తులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోనేష్,శేఖర్ నాయుడు, రాములు,వెంకటేష్ నాయుడు,బి.కె.వెంకటేష్, తిమ్మప్ప, గోవర్ధన్, బిసన్న, నాగన్న,హరి,కృష్ణ,ఆంజనేయులు,హరి,గంగాధర్,కామేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు

## ఎమ్మెల్సీ కవితను కలిసిన యువనాయకుడు సురేష్

**యాదాద్రి మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకోండుర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు చామల సురేష్ రెడ్డి బుధవారం రోజున జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినారు.




## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవము

**మంథని: మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** వెంకటేశ్వర యూత్ కన్నాల యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రోజు సాయంత్రం 7:30 గంటల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉంటుంది.కావున కన్నాల గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యాక్రమానికి భక్తులు, ప్రజా ప్రతినిధులు,కన్నాల గ్రామ ప్రజలు స్వామి వారి కళ్యాణానికి విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## కళ్లెపు వీరారెడ్డి,జ్యోతి వివాహ వార్షికోత్సవం సన్మానం

**మహబూబాబాద్ మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వివాహ వార్షికోత్సవ జరుపుకుంటున్న ఆత్మీయ మిత్రుడు, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కళ్లెపు వీరారెడ్డి, జ్యోతిల వివాహ వార్షికోత్సవ 5 ఏ ఎమ్ ఆధ్వర్యంలో రవి మెడికల్ అధ్యక్షతన పూలమాల , శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయడం జరిగింది.ఆత్మ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ బొద్దుపల్లి ఉపేంద్రం, మాచర్ల రమేష్, పాల బిందెల మల్లయ్య ఉషోదయ వాకర్స్ అధ్యక్షులు, కామ సంజీవరావు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు, తిరుమల గార్డెన్ అధినేత, ఉదయ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్య , పరంధామయ్య , తులసి గిఫ్ట్ అధినేత,రాజేందర్ ఎల్ఐసి ఏజెంట్,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగిని సన్మానించిన సిబ్బంది



**రామన్నపేట మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):**రామన్నపేట తేదీ 7 /5 /2025 రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ లో చైతన్య ఆఫీసర్ నుండి బ్యాంకు మేనేజర్ ప్రమోషన్ సందర్భంగా వీడ్కోలు కార్యక్రమమం బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ నిర్వహించారు కస్టమర్లకు కెనరా బ్యాంక్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా రామన్నపేట కెనరా బ్యాంకు మంచి పేరు రావాలని కోరారు చైతన్య కి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు వారికి తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కర్ణ కంటి వెంకటాచారి లు అభినందనలు తెలియజేశారు ఆఫీసర్ సందీప్ బ్యాంకు సిబ్బంది,నిరంజన్ రెడ్డి శ్రీధర్, పాపయ్య, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):**రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## శ్రీలక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**యాదాద్రి మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రమోత్సవాలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని ఆహ్వానించిన గ్రామ పెద్దలు.

## ఆర్మీకి మద్దతుగా రాజపేటలో బిజెపి ర్యాలీ

**యాదాద్రి మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బుధవారం రోజున ఆపరేషన్ సింధూర ఇండియన్ ఆర్మీకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ర్యాలీ తీయడం జరిగింది.మండల బిజెపి మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు అండగా ఉందాం..

- గ్రామ, పట్టణాల్లో హెచ్‌బీఏ2 టెస్ట్‌లు
- సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం
- ముఖ్య అత్యిధిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య







**ఖమ్మం, మే 7(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు అండగా ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దని, ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే చిన్నారులను చూస్తున్నామని ఎక్కువమంది బాధపడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లో కూడా తలసేమియాతో బాధపడే వారు ఎంతమంది ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. తాను 2018-19లో ఏడాది గల తలసేమియా పిల్లలను చూశానని పిల్లలు మంచిగా ఎదిగారని సంతోషంగా ఉందన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనసును చాటుకుంటుందన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతానని తెలిపారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ ఎల్ వై ఆర్ గార్డెన్ ఎదురుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన లారీ








- పర్లాంగ్ దూరం ట్రాఫిక్ జామ్.
- ట్రాక్టర్ సహాయంతో రహదారి నుండి తొలగించిన లారీ
- దగ్గరుండి ట్రాఫిక్ ని క్లియర్ చేయించిన ఎస్సై ఉపేందర్

**తొర్రూరు ప్రతినిధి,మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్ కి వెళ్లే రహదారి ముందు గల డివైడర్లు సరిచేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి మంగళవారం తీసుకు వెళ్ళటం జరిగింది. బుధవారం సాయంత్రం అదే ప్రాంతంలో ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఒక పైపులైన్ లారీ అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఖమ్మం వైపు నుండి వస్తున్న వాహనాలు ఎటు వెళ్లలేక భారీగా నిలిచిపోయాయి. ఒకవైపు డివైడర్ సరిగా లేకపోవడం మరోవైపు రహదారిలోని చిరు వ్యాపారస్తులు వాహనాలు నిలపడంతో ఎటు వెళ్లలేని పరిస్థితిలో సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి అంతరాయం కలిగిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉపేందర్ వెంటనే స్పందించిట్రాక్టర్ సహాయంతోలారీని తొలగించి వాహనదారుల ఇబ్బందులను తొలగించినందుకు అనేకమంది కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ వై ఆర్ గార్డెన్ కి వెళ్లే రహదారి పక్కనే బస్టాండ్ ఉండటం అది జాతీయ రహదారి కావడంతో అనేక భారీ వాహనాలు బా రులుగా గా రావడం, బస్టాండ్ నుండి బస్సులు రావడం వరంగల్ వైపు నుండి ఖమ్మం వెళ్లే రహదారికి మరో మార్గం లేకపోవడంతో ఈ ప్రాంతంలోనే డివైడర్ సరిగా లేకపోవడం తరచూ ట్రాఫిక్ జామ్ కావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డివైడర్లు సరిచేసి వాహనదారుల కష్టాలను తొలగించాలని వేడుకుంటున్నారు.

# కాళేశ్వరం సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగం పెంచాలని సూచన



**కాళేశ్వరం : మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** ఊహించింది చూసింది ఒకలా ఉందని, పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఫేజ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆశించిన స్థాయిలో పుష్కర పనులు జరగడం లేదు 24X7 మూడు షిఫ్టులలో పుష్కర పనులు జరగాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు తెలిపారు. ఈ సందర్భంగా విఐపి ఘాట్‌లు, గోదావరి ఘాట్‌లు, టెంట్ సిటీ, గోదావరి హారతి ప్రాంతం, పుష్కర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ టుమారో అన్న పదం వాడొద్దని సూచించారు. ప్రతి రోజు చాలా ముక్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో జరిగిన గోదావరి, కృష్ణా పుష్కరాలను దృష్టిలో. పెట్టుకుని భక్తులకు ఎలాంటి సమస్య రావొద్దని, ప్రతి రోజు విఐపి, పీఠాధిపతులు వస్తారని తెలిపారు. మొట్టమొదటి సారిగా జాయ్ రైడ్, టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. సివిల్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, లోపాలు రావొద్దని తెలిపారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యమని చాలా కష్టపడి 24%శ%7 పనులు జరగాలని ఆదేశించారు. నిద్రావస్థలో ఉందని అసంతృప్తి వ్యక్తం చేసి చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల భూమిని లీజుకు తీసుకుని విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి నిర్మిస్తున్నందుకు పుష్కరాల ప్రాధాన్యత రెండు రోజుల్లో మంత్రి వస్తున్నారని, షేప్ మారాలని ఆదేశించారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని జడ్పి సీఈఓ పర్యవేక్షణ చేయాలని, పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యహరిస్తున్నారని సమన్వయంతో ఉండాలని సూచించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను విజయవంతం చేశామని అదే స్ఫూర్తితో సరస్వతి. పుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్లు మరమ్మతులు చేయాలని, హెలిప్యాడ్ కో ఆర్డినేట్స్ పక్కాగా ఇవాలని సూచించారు. షవర్ పనులు పెండింగ్ ఉన్నాయని, అలాగే గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు చాలా బ్యాడ్ కండిషన్ లో ఉన్నాయని వేగం పెంచాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు నుండి ప్రజా ప్రతినిధులు, న్యాయ వాదులు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అన్నారు. 12 రోజులు పాటు సందడిగా పండుగ వాతావరణంలో పుష్కరాలు జరగాలని ఆదేశించారు. విఐపి ఘాట్ రోడ్డు. బారికేడింగ్ చేయాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేయాలని, పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని రోడ్లు మరమ్మతులు చేసి గుంతలు లేకుండా పూడ్చాలని పేర్కొన్నారు. ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ ఇంజినీరింగ్ శాఖల అధికారుల విధులు చాలా ముఖ్యమైనవని తెలిపారు. పుష్కరాలు పూర్తి అయ్యే వరకు అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సెలవులకు అనుమతి లేదని, జిల్లా కలెక్టర్ అనుమతి మలేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని, అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ప్రతి రోజు 5 వేల మందికి ఉచిత అన్నదానం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 15వ ముఖ్యమంత్రి వస్తున్నారని, సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పారిశుధ్యం, మంచినీరు, మరుగుదొడ్లు, రహదారుల మరమ్మతులు, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారికి గ్రావెల్ వేయాలని తెలిపారు. ఇన్సినిరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 5 సెక్టార్లు,18 జోన్లు గా విభజించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గోదావరిలో వైద్యుద్దీ కరణ చేయాలని తెలిపారు. గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. నోడల్ అధికారులు నియామకం ద్వారా పనులు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. 12 మే వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద విఐపిలకు షవర్స్, బట్టలు. మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హారతి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు వీక్షించేందుకు వీలుగా పట్టణంలోని ప్రదాన కూడళ్ళలో ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.

# భారత్ గర్జన ... సింధూరం మెరిసింది..




సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు.సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్న చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్దాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్దితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్




**- ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం**

**- ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ**

**- లక్ష్యిత దాడులను సురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం**

**న్యూఢిల్లీ,మే7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50–100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు–.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50–100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు– చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళు తుంటారు. ఖలిస్థాన్ –టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷–లగ్రైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు– ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20–25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు– ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్–రాజౌరి–రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ– మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు– ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు– ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు– బోర్డర్ యాక్షన్ టీ–మ్, స్నైపింగ్ –టె–క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు– సమాచారం. వీటితోపాటు– ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.



# పాక్‌తో యుద్ధ పరిస్థితులు

**- ప్రధాని మోడీ విదేశీ పర్యటనలు రద్దు**

**న్యూఢిల్లీ,మే7:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు– తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది రద్దైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పురస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి 1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు–ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు.ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.



## బాలీవుడ్ అమీర్‌తో
# అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్ లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.

# రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

**- చిత్రం తీస్తామని వెల్లడించి మహా సిఎం**

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాధ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకుల కు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభ మైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.



# ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్




'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.

# వినోదాత్మక చిత్రం సింగిల్

**- నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ**




'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.

# తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.



## న్యూ బిగినింగ్స్ అంటూ అతడి ఫొటో షేర్ చేసిన సమంత.. అందరి మదిలో కొత్త ఆలోచనలు

టాలీవుడ్ స్టార్ హీరో సమంత కొన్ని సంవత్సరాల క్రితం నాగ చైతన్య నుండి విడిపోయిన సంగతి తెలిసిందే. ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట ఎవరు ఊహించని విధంగా విడిపోయారు. విడాకుల తర్వాత నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్నా సమంత మాత్రం సింగిల్‌గా ఉంటుంది. ఆ మధ్య మయోసైటిస్ బారిన పడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాలు చేస్తుంది. సమంత నిర్మాతగా కూడా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో శుభం చిత్రం నిర్మించగా, ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది.గత కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. రీసెంట్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోను సమంత పాల్గొంది. అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాలో కొన్ని ఆసక్తికర ఫొటోలు పంచుకుంది. దానికి కామెంట్‌గా చాలా పెద్దదారే దాటి కానీ ఈసారి బలంగా తయారయ్యాను.. ఇక కొత్త ప్రయాణం మొదలైంది.. అంటూ చివరిగా శుభం సినిమా రిలీజ్ డేట్ పెట్టి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ షేర్ చేసింది . అయితే సమంత షేర్ చేసిన ఒక ఫొటోలో ఆమె దర్శకుడు రాజ్ తో కనిపించింది.. గత కొద్దిరోజులుగా వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకుంటారు అన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో సమంత అతనితో ఉన్న ఫొటోలు షేర్ చేయడం అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తుంది.కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు తెగ ప్రచారం నడుస్తుంది. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. అదే విధంగా రాజ్ తెరకెక్కించిన హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఆ సమయంలో వీరి మధ్య పరిచయం మొదలై అది ప్రేమగా మారిందని అంటున్నారు.